అందమైన దేశాలు... అవకాశాల నెలవులు!

సింగపూర్

సింగపూర్‌లో చదవాలని నిర్ణయించుకునేందుకు చాలా కారణాలే ఉన్నాయి. ఈ దేశ ఆర్థికవ్యవస్థ బంజరు పూదోటల కంటి.. ఉన్నత స్థాయి జీవన ప్రమాణాలు అందించడమే కాదు, అద్భుతమైన అవకాశాలకూ ఐని వేదిక. విద్యాంజీవరంగా ఈ దేశం చాలా అభివృద్ధి చెందింది. పరిశోధనలు చేసే ఆసక్తి ఉన్నవారికి ఐని చక్కటి ఎంపిక. గ్రంథాలయాలు, రిసెర్చ్ సెంటర్లు, ల్రీతాపనలు... ఇలా ఏ సౌకర్యమైనా ఇక్కడ సులభంగా, వేగంగా అందుతుంది. ఈ దేశంలో పూర్తిస్థాయిలో ఇంగ్లిష్ మాట్లాడటం వల్ల విద్యార్థులు నేర్చుకోవడానికీ, ఆక్కడ ఉండటానికీ సౌలభ్యంగా ఉంటుంది.

అంతేకాదు... ఈ దేశానికి వచ్చిన అంతర్జాతీయ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ సౌకర్యం కూడా కల్పిస్తున్నారు. పాశ్చాత్య దేశాలతో పోలిస్తే ఇక్కడ తక్కువ ఖర్చులోనే సౌకర్యవంతంగా బతికొచ్చు. స్థిరమైన రాజకీయ వాతావరణం, తక్కువ నేరాల రేటులతో ప్రపంచంలో సురక్షితమైన దేశాల్లో ఒకటిగా నిలిచింది.

ప్రవేశాలు

ఇక్కడ ప్రధానంగా రెండు ఇన్‌టేక్స్ ఉన్నాయి.

స్ప్రింగ్ ఇన్‌టేక్ : ఈ సమయంలో ప్రవేశాలు పొందినవారికి తరగతులు జనవరిలో మొదలవుతాయి. వీసాకి అందుకోవాలనుకునే విద్యార్థులు ముందు ఏడాది ఆగస్టు నుంచే దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించాలి. నవంబర్ నాటికి దరఖాస్తుల స్వీకరణ ముగుస్తుంది.

ఫాల్ ఇన్‌టేక్ : ఈ సీజన్‌లో తరగతులు ఆగస్టు నుంచి మొదలవుతాయి. అంటే మార్చి-ఏప్రిల్ నుంచి ప్రక్రియ ప్రారంభించాలి. చాలామంది విద్యార్థులు ఈ ఇన్‌టేక్‌ను ఏరుకునేందుకు ఇష్టపడతారు. ఖాళ్లి సెలవలు నాటికి ఐని ముగుస్తుంది.

● ఐతే కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ఆగస్టు, సెప్టెంబర్, ఆక్టోబర్ నెలల్లోనూ ప్రవేశాలు కల్పిస్తున్నాయి.

ఏ పరీక్షలు?

● సింగపూర్ యూనివర్సిటీలకు దరఖాస్తు చేసేందుకు ఏదైనా ఆంగ్లభాషా ప్రావీణ్య పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి.

● ఐఈఎల్‌టీఎస్, టోఫెల్, పీటీఈ... వీటిలో ఏదైనా అనుమతిస్తారు. ● అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు చదవాలనుకునే విద్యార్థులు ఎస్ఏటీ రాయాలి. అయితే చాలా యూనివర్సిటీలు ఇప్పుడు దీన్ని తప్పనిసరి అని చెప్పడం లేదు, ఆప్షనల్‌గా మార్చేశాయి.

● బిజినెస్ స్కూల్లోలో చేరాలి అనుకునే విద్యార్థులు మాత్రం జీమ్యాట్ రాయాల్సి ఉంటుంది. చాలావరకూ విద్యాసంస్థలు జీమ్యాట్/జీఆర్ఈ స్కోరును అడుగుతున్నా... ఐవి తప్పనిసరి కాని యూనివర్సిటీలూ కూడా ఉన్నాయి.

యూనివర్సిటీలు - కోర్సులు

సింగపూర్‌లో 34 యూనివర్సిటీలు, కాలేజీలు ఉన్నాయి. వీటిలో...

● లోకల్ ఆటానమస్ యూనివర్సిటీలు... ఐవి పరిశోధన ఆధారిత విద్యాసంస్థలు.

● ప్రైవేటు విద్యాసంస్థలు. - ఐవి ప్రైవేట్ ఎడ్యుకేషన్ కమిటీ నియంత్రణలో నడుస్తాయి. మరికొన్ని వర్సిటీలు విదేశీ సంస్థల స్థానిక శాఖలుగా కూడా ఉన్నాయి.

● అధిక శాతం మంది విద్యార్థులు ఇక్కడ ఇంజినీరింగ్ అండ్ సైన్స్, లా, బిజినెస్ అండ్ మేనేజ్‌మెంట్, ఎకనామిక్స్ అండ్ సైకాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఐటీ కోర్సులు చదవడానికి వస్తుంటారు. ● 2-4 ఏళ్ల అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు చదివేందుకు సగటున ఫీజు రూ.14 లక్షల నుంచి రూ.22 లక్షలు ఉంటుంది. ఒకటి నుంచి ఒకటిన్నర ఏళాల కాలవ్యవధితో చదివే పీజీ కోర్సులకు రూ.12 లక్షల నుంచి రూ.19 లక్షల వరకూ ఉంటుంది.

దరఖాస్తు ప్రక్రియ

మొదట సర్వీస యూనివర్సిటీకి దరఖాస్తు ఫీజు చెల్లించి ఆన్‌లైన్ చేసుకోవాలి. ఇంగ్లిష్ ప్రావీణ్యానికి టెస్ట్ స్కోరు, స్టేట్‌మెంట్ ఆఫ్ పర్పస్, మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ లెటర్, రికమెండేషన్ లెటర్లు వంటివన్నీ సమర్పించాలి. విద్యార్థికి అకడమిక్ ఆఫర్ లెటర్ వస్తుంది. తర్వాత ఫైనాన్షియల్ ఎలిజిబిలిటీ ఉంటుంది. ఐవి పాస్‌ఐతే ఎన్‌రోల్‌మెంట్ డిపాజిట్ చేయమని అడుగుతారు. ఆ తర్వాత యాక్సెప్టెన్స్ లెటర్ వస్తుంది.

వీసా కోసం..

యాక్సెప్టెన్స్ లెటర్ రాగానే విద్యార్థి వీసా ప్రక్రియ మొదలుపెట్టాలి.

వీసా అప్లికేషన్ ఫామ్‌తో పాటుగా - జీఈ ఫామ్ 16, ఫామ్ 956, లోన్ వర్తించట్లు ధ్రువపత్రం, అప్లికేషన్ ఫీజు రసీదు, 8,400 సింగపూర్ డాలర్లు (దాదాపు రూ.5 లక్షలు) నిల్వ ఉన్నట్లు చూపే బ్యాంక్ స్టేట్‌మెంట్, యాక్సెప్టెన్స్ లెటర్, టెస్ట్ స్కోర్ రిపోర్ట్, ఎడ్యుకేషన్ డాక్యుమెంట్లు, వసతి - రవాణా ఖర్చులకు సంబంధించి... ఇలా అన్ని వివరాలు అందించాల్సి ఉంటుంది.

ఈ దరఖాస్తులను స్టూడెంట్ పాస్ ఆన్‌లైన్ అప్లికేషన్ అండ్ రిజిస్ట్రేషన్ (ఎస్ఓఎల్ఓఆర్ - సోలార్) సిస్టమ్ ద్వారా పంపాలి.

● విద్యార్థి ఈ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేయాలంటే... అతడికి యాక్సెప్టెన్స్ లెటర్ ఇచ్చిన కాలేజీ ముందుగానే విద్యార్థిని అందులో నమోదు చేయాలి.

● కాలేజీ నమోదు చేశాక విద్యార్థి అందులోకి లాగిన్ అయ్యి 30 (దాదాపు రూ.1800) సింగపూర్ డాలర్ల ప్రాసెసింగ్ ఫీజుతో ఈ-పాస్ 16 నమోదు చేయాలి.

● అలా నమోదు చేశాక ఒక కాపీ ప్రింంట్ తీసుకోవాలి. దీన్ని జీఈ - స్టూడెంట్ పాస్ యూనిట్ వద్ద అందించాలి.

● సాధారణంగా వీసా ప్రక్రియ 10 రోజుల్లో అయిపోతుంది. ఖాళ్లి సెలలో మాత్రం కొంచెం ఎక్కువ సమయం పట్టొచ్చు.

● దరఖాస్తు ప్రక్రియ పూర్తయ్యి అప్రూవ్ అయితే... విద్యార్థికి జీఏ నుంచి అప్రూవల్ లెటర్ వస్తుంది.

● విద్యార్థి ఈ లెటర్‌తో సింగపూర్ వెళ్లాక ఆక్కడికి చేరుకోగానే జీఏఏ నుంచి 2వ పార్శాలిటీస్ పూర్తి చేసి స్టూడెంట్ పాస్ తీసుకోవాలి.

ఉద్యోగావకాశాలు

చదువు పూర్తికాగానే విద్యార్థికి ఇచ్చిన స్టూడెంట్ పాస్ రద్దు అవుతుంది, తర్వాత పార్ట్ టైమ్ విజిట్ పాస్ జారీ అవుతుంది. ఈ వీసా గడువు మూడు నెలలు. ఆలోగా వారు సర్టిఫికెట్ ఉద్యోగావకాశాలు వెతుక్కోవచ్చు (ఈ వీసాపై ఉద్యోగావకాశాలు మాత్రమే చూసుకోవాలి, ఉద్యోగంలో చేరకూడదు.)

ఆ తర్వాత పార్ట్ టైమ్ విజిట్ పాస్ గడువు పూర్తవ్వడానికి కనీసం 30 రోజుల ముందు ఎలిజిబిలిటీ (లాంగ్‌టర్మ్ వీసా పాస్)కు దరఖాస్తు చేసుకోవాలి. ఉద్యోగం వచ్చాక ఎంప్లాయర్ అప్లయికి వస్తే పర్మిట్‌కు దరఖాస్తు చేస్తారు.

● ఎలిజిబిలిటీకు రెండేళ్ల వరకూ మాత్రమే సెలం తాపును పొడిగిస్తారు. ఆలోగా అప్లయి వస్తే పర్మిట్ లేదా ఎంప్లాయిమెంట్ పాస్ తెచ్చుకోగలగాలి.

విదేశాల్లో ఉన్నత విద్యావకాశాలు గురించి తెలుసుకుంటూ... ఇప్పటివరకూ ప్రధాన దేశాలు అన్నింటి గురించి చర్చించుకున్నాం. ఇప్పుడిక విద్యార్థులు ద్వితీయ ప్రాధాన్యం ఇవ్వాల్సిన దేశాల గురించి కూడా తెలుసుకుందామా!

ఫ్రాన్స్

ఫ్రాన్స్... అందమైన దేశమే కాదు, చదువులకు విడుదలా కూడా! ఉన్నత విద్యను ఉత్తమ ప్రమాణాలతో అందిస్తుందని ఈ దేశానికి మంచి పేరుంది. ఇక్కడ ఉన్న యూనివర్సిటీలు, విద్యాసంస్థలు అందించే సైన్స్, ఇంజినీరింగ్, ఆర్ట్, బిజినెస్, హ్యుమానిటీస్ డిగ్రీలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. ఐరోపాలో ఉన్న ఇతర దేశాలతో పోలిస్తే ఇక్కడ ఫీజు కాస్త తక్కువనే చెప్పాలి. చాలా బహుళజాతి సంస్థల ప్రధాన కార్యాలయాలు ఇక్కడ ఉండటం వల్ల మంచి అవకాశాలను అందుకోవడానికీ, జాబ్ మార్కెట్‌ను తెలుసుకోవడానికీ కాస్త సులభంగా వీలవుతుంది.

ప్రవేశాలు

ఫ్రాన్స్‌లో ప్రధానంగా రెండు ఇన్‌టేక్స్ ఉన్నాయి.

స్ప్రింగ్ ఇన్‌టేక్ : ఐవి జనవరిలో ఉంటుంది. మందు ఏడాది ఆగస్టు నుంచే దరఖాస్తు ప్రక్రియ మొదలుపెట్టాలి. నవంబర్‌కల్లా ఈ సీజన్ ముగుస్తుంది.

ఫాల్ ఇన్‌టేక్ : ఐవి ఆగస్టులో వచ్చే ఇన్‌టేక్. దరఖాస్తు ప్రక్రియ మార్చి-ఏప్రిల్ నుంచి మొదలుపెట్టాలి. ఖాళ్లి సెలాఖరుకు ఈ ప్రవేశాలు ముగుస్తాయి.

ఏ పరీక్షలు?

▲ ఈ యూనివర్సిటీలకు ఆంగ్ల భాషా ప్రావీణ్య పరీక్ష స్కోరు ఉండాలి.

▲ ఐవి ఐఈఎల్‌టీఎస్ పరీక్ష స్కోరు మాత్రమే అనుమతిస్తాయి. కొన్ని వర్సిటీలకు ఈ స్కోరు లేకపోయినా దరఖాస్తు చేయవచ్చు. కొన్నింటికి మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ లెటర్ ఉంటే సరిపోతుంది.

▲ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు ఎస్ఏటీ పరీక్ష స్కోరు ఉండాలి, కొన్ని సంస్థలకు ఐవి తప్పనిసరి కాదు.

▲ బిజినెస్ స్కూళ్లకు జీమ్యాట్ స్కోరు మాత్రమే అనుమతిస్తారు. ఐవి లేకుండా కూడా కొన్ని సంస్థలకు దరఖాస్తు చేయవచ్చు.

యూనివర్సిటీలు - కోర్సులు

ఈ దేశంలో దాదాపు 3500 పైగా ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థలు ఉన్నాయి. వీటిలో టాప్ వర్సిటీలను ఎంచుకుని సీటు తెచ్చుకోగలిగిన విద్యార్థులు మంచి అవకాశాలను అందుకోగలరు. వీటిలో ప్రధానంగా 3 కేటగిరీలు ఉన్నాయి.

▲ **పబ్లిక్ యూనివర్సిటీలు :** ఫ్రాన్స్‌లో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల్లో దాదాపు 80 శాతం మంది వీటిలోనే చదువుతారు. ఐవి ప్రభుత్వ నిధులతో నడుస్తాయి. చాలా తక్కువ ఫీజుతో ఉన్నత స్థాయి ప్రమాణాలతో విద్యాభ్యాసం అందిస్తాయి. స్థానిక విదేశీ విద్యార్థులకు ఒకే ఫీజు విధానం అమల్లో ఉంటుంది.

▲ **గ్రాండీస్ ఎకోల్స్ :** ఐవి దాదాపు 250 వరకూ ఉంటాయి. వీటిలో తక్కువ విద్యార్థులను తీసుకోవడం వల్ల వారి అధ్యాపకులతో దగ్గరగా మెలిగే వీలుంటుంది. ఐవి పబ్లిక్ వర్సిటీలకు సమాంతరంగా నడిచే వ్యవస్థ. ఐవి ప్రధానంగా బిజినెస్, ఇంజినీరింగ్, పొలిటికల్ సైన్సెస్ కోర్సులు అందిస్తున్నాయి. సెకండరీ స్కూల్ పూర్తిచేసుకున్నాక రెండేళ్ల సన్నద్ధత అనంతరం పోటీ పరీక్ష రాయడం ద్వారా ఈ సంస్థల్లో ప్రవేశాలు అందిస్తారు.



ఉదయర్ అంపాటి
ఫౌండర్, డైరెక్టర్
గ్లోబల్ ట్రీ

▲ **బిజినెస్ అండ్ మేనేజ్‌మెంట్ స్కూల్స్:** ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, వ్యాపార వాతావరణానికి తగిన విధంగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంలో ఐవి ముందంజలో ఉంటాయి. చాలా కోర్సులు ఐంటర్న్‌షిప్, ఉపాధి అవకాశాలకు గ్యారెంటీ ఇచ్చే విధంగా నిర్వహిస్తున్నాయి.

▲ ఫ్రాన్స్‌లో మేనేజ్‌మెంట్, ఫూడ్ టైక్నాలజీ, ఇంజినీరింగ్, ఫిలాసఫీ కోర్సులకు అధిక ప్రాధాన్యం ఉంది.

▲ అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సులకు ఏడాదికి రూ.4.5 లక్షల నుంచి రూ.27 లక్షలు, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులకు రూ.లక్షా 30 వేల నుంచి రూ.30 లక్షల వరకూ ఫీజు ఉంటుంది.

▲ ఐఐట్ చదవాలి అనుకునే విద్యార్థులు ఫ్రెంచ్ భాష నేర్చుకోవడం ద్వారా అదనపు ప్రయోజనాలు పొందవచ్చు. ఆ ప్రయత్నం కాలేజీ దరఖాస్తుతో కలిసి సబ్మిట్ చేస్తే సర్టిఫికేట్ వచ్చే అవకాశం ఉంటుంది.

దరఖాస్తు ప్రక్రియ

యూనివర్సిటీని ఎంచుకున్నాక విద్యార్థి అప్లికేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఆంగ్లభాషా ప్రావీణ్య పరీక్ష స్కోరు, స్టేట్‌మెంట్ ఆఫ్ పర్పస్, మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ లెటర్, రికమెండేషన్ లెటర్ వంటివన్నీ అందించాలి. తమవరి యూనివర్సిటీ నిర్వహించే ఇంటర్వ్యూ ఎదుర్కోవాలి. అందులో పాసైతే అడ్మిషన్ పొందేందుకు కొంత ఫీజు చెల్లించాలి. అనంతరం యాక్సెప్టెన్స్ లెటర్ వస్తుంది.

ఉద్యోగావకాశాలు

ఆంగ్లేతర స్టూడెంట్ వీసాతో విద్యార్థులు రదువుకుంటూనే వారానికి 20 గంటలు పనిచేయవచ్చు. సమ్మర్, సెమిస్టర్ సెలవుల్లో పూర్తిస్థాయి ఉద్యోగాలు చేసుకోవచ్చు. పీజీ విద్యార్థులు తమ కోర్సు పూర్తికాగానే టివంరలో రెసిడెన్షీ పర్మిట్‌కు దరఖాస్తు చేసుకోవాలి. ఐవి ఏడాది కాలానికి ఇస్తారు. ఆలోగా పూర్తిస్థాయి ఉద్యోగం వెతుక్కోవాలి.

వీసా కోసం..

విద్యార్థులు 'క్యాంపస్ ఫ్రాన్స్' వెబ్‌సైట్ నుంచి వీసా దరఖాస్తు డౌన్‌లోడ్ చేసుకుని దాన్ని నింపాలి. పాస్‌పోర్ట్, లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్, మెడికల్ ఇన్సూరెన్స్ ఫామ్, కవర్ లెటర్ వంటివన్నీ జత చేయాలి. క్యాంపస్ ఫ్రాన్స్ అనేది అభ్యర్థి ప్రభుత్వ అధికారిక సంస్థ. ఐవి తమ దేశానికి వచ్చే విదేశీ విద్యార్థులకు ఇమ్మిగ్రేషన్ పనుల నిర్వహణకారిగా వ్యవహరిస్తుంది. వీసా ఫీజు 32.20 యూరోలు (దాదాపు రూ.2,800) చెల్లించి దాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయాలి. తర్వాత వీసా ఇంటర్వ్యూకి హాజరుకావాలి. బయోమెట్రిక్స్ కూడా అవసరం అవుతాయి. వీసాఫీజు-వీసు (లాంగ్ స్టే స్టూడెంట్ వీసా)తో విద్యార్థులు కొన్ని డాక్యుమెంట్లు దరఖాస్తు చేసుకోవచ్చు. ఐవి ఒక ఏడాదికి మాత్రమే ఇస్తారు. తర్వాత రెన్యువల్ చేసుకోవాలి. వీసా అపాయింట్‌మెంట్‌ను ప్రైంట్ కాన్సులేట్‌లో వెళ్లడానికి కనీసం మూడు నెలల ముందు తీసుకోవాలి. మూడు వారాల్లోగా వీసా ప్రక్రియ ముగుస్తుంది.